క్లుప్తంగా

తహసీల్దార్‌గా భార్గవి



బుచ్చినాయుడుకండ్రిగ: తహసీల్దార్‌గా భార్గవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న హనుమాన్‌నాయక్ కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. దీంతో కలెక్టరేట్ నుంచి భార్గవి తహసీల్దార్‌గా ఇక్కడికి వచ్చారు. మండలంలోని భూసమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు.

నిత్యాన్నదానానికి విరాళం



అంజూరుకు విరాళం ఇస్తున్న శ్రీధర్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బాపట్లకు చెందిన దామెర్ల శ్రీధర్ తన కుమార్తె దీపిక, కుమారుడు శ్రీకర్ పేరిట రూ.లక్ష విరాళాన్ని పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు వెంకటరమణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

సత్యవేడు: భారత తొలి ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఇరుగుళంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ వి.ప్రతిమ, పార్టీ నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రవణోత్సవం



శ్రవణోత్సవంలో ఉత్సవ మూర్తులు

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం శ్రవణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్యపూజా కైంకర్యాలను పూర్తి చేశారు. మహావిష్ణువు జన్మ నక్షత్రమైన శవణాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అర్చనలు చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి తిరుచ్చి వాహనాన్ని అధిరోహించి మాడ వీధుల్లో విహరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయంలో ఉత్సవ మూర్తులకు ఆస్థానం నిర్వహించారు.

ఆలయాల్లో పూజలు

ఏర్పేడు: మండలంలోని పలు ఆలయాల్లో గురువారం బియ్యపు పవిత్రారెడ్డి పూజలు చేశారు. పంగూరు ఎస్సీ కాలనీలో చేమూరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, ఇసుకతాగేలిలో గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానంపై పవిత్రారెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు గురవమ్మ, లక్ష్మీప్రసన్న, ఎంపీటీసీ కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, నాయకులు కందాటి ప్రభాకర్‌రెడ్డి, మహేష్, గోవర్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, మునిరెడ్డి, లక్ష్మయ్య, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎంఈఓ భువనేశ్వరి తెలిపారు. శ్రీకాళహస్తి మండలం అక్కుర్తిలో పాఠశాల సముదాయ సమావేశం గురువారం నిర్వహించారు. ఎంఈఓ పలు అంశాలపై సమీక్షించారు. ఒత్తిడి లేని విద్యాప్రణాళిక ప్రకారం విద్యార్థులకు పాఠాలు బోధించాలన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలుర, బాలికల, బాబు అగ్రహారం పురపాలక సంఘ ఉన్నత పాఠశాలల్లో కూడా సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, చంద్రబాబు, లక్ష్మయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లలిత, మునిమోహన్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

రేణిగుంట: తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్‌సంతోష్‌ను గురువారం ఆయన కార్యాలయంలో అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేడ్కర్ స్టార్ కృష్ణ ఘనంగా సత్కరించి అంబేడ్కర్ చిత్రపటాన్ని అందజేశారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, ప్రధానంగా దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజల వినతులను సత్వరంగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నాగరాజు. రాజబాబు, చలపతి, రాజశేఖర్, మురళీధర్, ప్రసాద్, నల్లన్న తదితరులు

మహాయజ్ఞంలా 'జగనన్న సురక్ష'





మత్తేరిమిట్టలో ధ్రువపత్రాలు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆదిమూలం, హాజరైన లబ్ధిదారులు, ప్రజలు

- ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు
- మత్తేరిమిట్ట సభలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాళెం: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపుతో ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష గ్రామాల్లో ఒక మహాయజ్ఞంలా జరుగుతోందని, తద్వారా 11 రకాల సేవలు ప్రజలు ఉచితంగా పొందుతున్నారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం మండలంలోని మత్తేరిమిట్ట గ్రామ సచివాలయ ప్రాంగణంలో జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. 11 రకాల సేవలకు 475మంది దరఖాస్తు చేసుకోగా 459 మంది లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం బహిరంగసభలో ఆయన మాట్లాడారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన ప్రతి లబ్ధిదారుని గుర్తించి వారికి అందాల్సిన ధృవపత్రాలు, పథకాలను వర్తింపజేయాలని, అందుకు ప్రతి గ్రామ వలంటీరు నిబద్ధతతో పనిచేయాలన్నారు. మత్తేరిమిట్టకు చెందిన సింగిల్‌విండో చైర్మన్ హరిబాబురెడ్డి మాట్లాడుతూ, స్థానికంగా రెండు శ్మశానాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానికంగా నివాసం ఉన్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. అర్హత కలిగిన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని తహసీల్దారును ఆదేశించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యామలమ్మ, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్‌బాబు, స్థానిక సర్పంచులు సింధు, రమణయ్య, కిషోర్, మండల యూత్ కన్వీనర్ వినోద్‌యాదవ్, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి చిన్నయ్య, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు, తహసీల్దార్ గౌరీశంకర్‌రావు, ఎస్‌ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధనగిరిలో 636 సర్టిఫికెట్లు పంపిణీ



గోవర్ధనగిరిలో సర్టిఫికెట్లు పొందిన వారితో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష ఓ వినూత్న పథకమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం గోవర్ధనగిరి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. సచివాలయ పరిధిలో 316 కుల సర్టిఫికెట్లు, 288 ఆదాయం సర్టిఫికెట్లు, 18 ఆధార్‌కు మొబైల్ అనుసంధానం, 2 రేషన్ కార్డుల మార్పులు, కొత్త రేషన్ కార్డులు 2, హౌస్ హోల్డ్ మార్పులు 2 చొప్పున మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ పేద ప్రజలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలని కోరారు. అలాగే రైతులు పండ్లు, పూల తోటలు, బండ్ ప్లాంటేషన్ వంటి పనులకు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కళ్యాణమస్తు, వైఎస్సార్ బీమా చెక్కుల పంపిణీ

సిద్ధిరాజుకండ్రిగకు చెందిన హేమావతికి కళ్యాణమస్తు పథకం కింద రూ.లక్ష, అదే గ్రామానికి చెందిన రాము మరణించడంతో అతని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా కింద లక్ష రూపాయలను చెక్కుల రూపేణా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీపై జనుము, జీలగ విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తొలుత ఆయన గోవర్ధనగిరిలో మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్ రావు, వ్యవసాయాధికారి సంజీవ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు విష్ణుప్రియ, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ కందేరి కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచులు మోహన్ నాయుడు, శివరామకృష్ణ, అన్నాదొరై, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, శోభన్, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, శేఖర్, నాయకులు చలపతిరాజు, కిరణ్‌కుమార్, మోహన్, క్రిష్ణ, బాలాజి నాయుడు, జ్యోతిరాజు తదితరులు పాల్గొన్నారు.

1,075 ధ్రువపత్రాల పంపిణీ

సత్యవేడు: మండలంలో ఆరూరులో సర్పంచ్ ఈ.అలిమేలు, ఇరుగుళంలో సర్పంచ్ శేఖర్ అధ్యక్షతన జగనన్న సురక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇరుగుళం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, సత్యవేడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి చెన్నయ్యతో కలసి ఇరుగుళంలో 565, ఆరూరులో 510 మందికి వివిధ రకాల ధృవపత్రాలు అందజేశారు. ఇరుగుళంకు బస్సు సౌకర్యం కల్పించాలని, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, మాదరపాకం–ఆరూరు రోడ్డు ఆధునీకరించాలని స్థానికులు కోరారు. ఇరుగుళంలో 325 మంది ఇంటి పట్టాలు ఇచ్చేదిశగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. తహసీల్దార్ షేక్ జరీనా, ఎంపీడీఓ



ఇరుగుళంలో ధ్రువపత్రాలు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే, ఎంపీపీ తదితరులు

చంద్రశేఖర్, ఎంపీపీ వి.ప్రతిమ, పార్టీ మండల కన్వీనర్ కే. సునీల్‌కుమార్‌రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే.చంద్రశేఖర్‌రెడ్డి, సురుటుపల్లె ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి.శ్యాంప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, ఏ.రవిరెడ్డి, ఆరూరు శేఖర్, కమల్, శ్రీధర్‌రెడ్డి, ఎస్‌ఐ అరుణ్ కుమార్ రెడ్డి, గోవిందస్వామి, రమణయ్య ఎంఈఓ కే. రవి, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రైన్ పనులకు భూమి పూజ



సీసీ డ్రైన్‌కు భూమి పూజ చేస్తున్న పవిత్రారెడ్డి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో రూ.7 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ పనులకు గురువారం వైఎస్సార్ సీపీ తొట్టంబేడు మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పూడి గ్రామంలో పర్యటించినప్పుడు డ్రైన్ సమస్య గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారని, ఆయన ఆదేశాలతో అధికారులు ఈ పనులకు శ్రీకారం చుట్టారన్నారు. అలాగే గ్రామంలో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే దృష్టికి తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పూడి నరసింహనాయుడు, ఎంపీటీసీ గురుస్వామి నాయుడు, వైస్ సర్పంచ్ గజేంద్ర రెడ్డి, మురళి యాదవ్ కృష్ణయ్య, సురేష్, బుజ్జి రెడ్డి, రాజేష్ నాయుడు, విజయ్, మండలాధికారులు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో గుడ్లూరు మయూర్

శ్రీకాళహస్తి: ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ 2022–23లో తమ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఎంజీఎం గ్రూప్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. నలుగురు విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు స్కాలర్‌షిప్‌లు వచ్చాయన్నారు. ఇక 217మంది విద్యార్థులకు గాను 13మందికి బంగారు, 12మందికి రజత, 13మందికి కాంస్య పతకాలు వచ్చాయన్నారు. దీంతో పాటు ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ తరఫున ఎంజీఎం పాఠశాలకు గోల్డెన్ స్కూల్ అవార్డు, ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా మునిరత్నంనాయుడుకు అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునిరత్నంనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మూతబడిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్ తనిఖీ

- పునఃప్రారంభంపై స్థానికులతో ఏఎస్‌డబ్ల్యూఓ చర్చ



స్థానికులతో చర్చిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ ఆనందరావు

కేవీబీపురం: మండలంలోని కేవీబీపురంలో ఏడేళ్లుగా మూతబడి ఉన్న ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్‌ను ఏఎస్‌డబ్ల్యూఓ ఆనందరావు గురువారం పరిశీలించారు. ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ హాస్టల్ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మూతబడింది. అనంతరం కోవనూరులోని టీడీపీ నేత ఇంటి సమీపంలో సుమారు రూ.3కోట్లతో హాస్టల్‌ను నిర్మించారు. అప్పటి నుంచి దళిత సంఘాలు, దళిత సామాజిక వర్గ నేతలు హాస్టల్‌ను పునఃప్రారంభించాలని పోరాటం చేస్తున్నారు. ఇదే విషయమై స్థానిక నేతలు విషయాన్ని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన అక్కడ విచారణ చేసి, అవకాశం ఉన్నట్లయితే హాస్టల్‌కు మరమ్మతులు చేసి, పునఃప్రారంభించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఏఎస్‌డబ్ల్యూఓ మూతబడిన హాస్టల్‌ను పరిశీలించి స్థానికులతో చర్చించారు. జిల్లా విద్యాశాఖ, కలెక్టర్‌కు నివేదికను ఇస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధనంజయరెడ్డి, వార్డెన్లు సదాశివయ్య, తనోజ్‌రామ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం



గ్రామస్తుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దారు శివప్రసాద్

ఏర్పేడు: రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దారు శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని పంగూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.

722 జగనన్న ఇళ్లు పూర్తి



నాగలాపురంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ పద్మజ

పిచ్చాటూరు: నాగలాపురం మండలంలో 722 జగనన్న ఇళ్లను పూరి చేసినట్లు హౌసింగ్ ఏఈ హరిబాబు వెల్లడించారు. గురువారం నాగలాపురం ఎంపీపీ సింధు అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ, తమకు ఇచ్చిన 1000 ఇళ్ల టార్గెట్‌లో ఇప్పటికే 722 ఇళ్లు పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేశామన్నారు. మిగిలిన 288 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ, సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ వంటి అన్నీ ప్రభుత్వ భవనాలకు బిల్లులు పూర్తిగా జమ అయ్యిందన్నారు. మిగిలి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని కోరారు. గడప గడప నిధులతో మంజూరైన పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న జగనన్న సురక్ష శిబిరాలకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు. అనంతరం శాఖల వారీగా తమ నివేదికలను అధికారులు నివేదించారు. టీపీ కోట రోడ్డు అధ్వానంగా ఉందని, మంజూరైన నిధులతో రోడ్డు పనులు చేపట్టాలని ఎస్ఎస్ పురం సర్పంచ్ క్రిష్ణమశెట్టి సమావేశం దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో తహసీల్దారు ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీలు కుమారి, జాయిస్, సింగిల్ విండో చైర్మన్ అపరంజిరాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సరిచేయండి : ఆర్డీఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రామారావు

ఏర్పేడు: ఓటర్ల జాబితాను సరిచేయాలని శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బూత్ లెవల్ అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ, సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదుకు పూనుకోవాలన్నారు. డబుల్ ఎంట్రీలు, మరణించిన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి గ్రామాల్లో సర్వే చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు సహకరించండి



బీఎల్వోల సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్వో శ్రీనివాసులు

నారాయణవనం: రానున్న ఎన్నికల్లో ఓటర్ల జాబితలో ఓటర్ల వ్యక్తిగత సవరణలకు పార్టీ నాయకులు పూర్తి సహకారం అందివ్వాలని సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు కోరారు. గురువారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులు, బీఎల్‌వోలతో ఆయన వేర్వేరుగా సమావేశాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 17న ఓటర్ల జాబితా ముసాయిదాను, జనవరి 5న తుది జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ విడుదల చేస్తుందన్నారు. పార్టీలు పోలింగ్ స్టేషన్ ఏజెంట్లను నియమించుకుంటే ఈనెల 21 నుంచి నెల పాటు బీఎల్‌వోలతో కలిసి ఓటర్ల ప్రతి ఇంటికీ వెళ్లి మార్పులు–చేర్పులు ఉంటే చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా ఓటర్ల ఇంటి చిరునామా సవరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భార్యాభర్తలను, కుటుంబ సభ్యులందరినీ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోకి తీసుకువస్తామన్నారు. వివాహిత మహిళలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లి తొలగిస్తామన్నారు. ఓటర్ల సంఖ్య 1200కు పెరిగితే మరో పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వివాహమాడిన మహిళలు, శాశ్వతంగా వదలి వెళ్లిన వారి ఓట్లను తొలగించాలన్నారు. ముసాయిదా విడుదలైన తర్వాత అభ్యంతరాలపై విచారణ చేసి చర్యలకు సిఫారసు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ గుణశేఖర్, ఏఎస్‌ఓ శ్రీధర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సొరకాయలు, సచివాలయ కన్వీనర్ కోనేటి బాబు, టీడీపీ నాయకులు భాస్కరన్, వాసుదేవయ్య, నీతి నిజాయితీ పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు, బీఎస్పీ నాయకులు ధనుంజయులు, సీపీఎం నాయకులు చంద్రశేఖర్ బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

మూడు కుటుంబాలకు 'సిపాయి భరోసా'



దుర్గిపేరిలో నిత్యావసర సరకులు అందజేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురం గ్రామానికి చెందిన ఆదెమ్మ(59), ఏర్పేడుకు చెందిన రామనాధం(60), దుర్గిపేరికి చెందిన సుధాకర్(56) ఇటీవల మృతి చెందారు. గురువారం ఆయా గ్రామాల్లో మృతుల కుటుంబాలను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పరామర్శించారు. సిపాయి భరోసా కింద ఏడాదికి సరిపడా 40 రకాల నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బాబూరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దశరథరామిరెడ్డి, మధు, పార్వతమ్మ, మణి, ఆలీ, వనమ్మ, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్



పెంపుడు జంతువులకు టీకాలు వేస్తున్న వైద్యులు




టీకాలు వేస్తున్న డాక్టర్ శ్రీకాంత్‌బాబు

శ్రీకాళహస్తి: పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలని సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్‌వి శ్రీకాంత్‌బాబు అన్నారు. ప్రపంచ జూనోసిస్ డే పురస్కరించుకుని స్థానిక సంతమైదానంలో పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా తగిన సమయం కేటాయించిన వారే కుక్కలను పెంచుకోవాలన్నారు. పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎగువవీధి వైద్యులు రవీంద్రవర్మ, సిబ్బంది హరికృష్ణ, రేవతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడులో ..

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): స్థానిక ప్రాంతీయ పశువుల ఆసుపత్రిలో గురువారం పెంపుడు కుక్కలకు రేబీస్ నిరోధక టీకాలను సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్‌వీ.శ్రీకాంత్ బాబు వేశారు. ఆయన మాట్లాడుతూ, పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించి, వాటిని శ్రద్ధగా చూసుకోవలసిన బాధ్యత వాటి యాజమానులపై ఉందన్నారు. జంతువుల నుంచి మనుషలకు సంక్రమించే రేబీస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ తదితర వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎగువ వీధి డాక్టర్ రవీంద్ర వర్మ, సిబ్బంది హరికృష్ణ రేవతి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

తెలుగు టీచర్లకు శిక్షణ



మాట్లాడుతున్న ఎంఈఓ మునిసుబ్రమణ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: విద్యార్థులకు సృజనాత్మకంగా బోధన చేస్తూ, మాతృభాష తెలుగుపై మక్కువ, అభిరుచి పెరిగేలా చేయాలని ఎంఈఓ మునిసుబ్రమణ్యం అన్నారు. గురువారం మండలంలోని కల్లివెట్టు జెడ్పీ హైస్కూలులో ప్రధానోధ్యాయులు రూపేష్‌కుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో తెలుగు టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు భాషపై పట్టు పెంచాలన్నారు. అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకతను, ప్రతిభను వెలికి తీయాలన్నారు. తెలుగు విషయ నిపుణులు యువశ్రీమురళి శిక్షణ ఇచ్చారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి తెలుగు ఉపాధ్యాయులు పురుషోత్తం, మునస్వామి, ప్రసాదరావు, సరళ, రాధ, చెంగాళమ్మ, జలజ, ఉషారాణి, వేదవతి, మునీశ్వరి పాల్గొన్నారు.

160 మందికి ధ్రువపత్రాలు పంపిణీ



ధ్రువపత్రాలు ఇస్తున్న పార్టీ మండల కన్వీనర్

కేవీబీపురం: మండలంలోని ఆరె గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 160మంది లబ్ధిదారులకు వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. వీటిలో ఫ్యామిలీ సర్టిఫికెట్లు 15, కుల, ఆదాయ ధ్రువపత్రాలు 30, ఆధార్ కార్డు మార్పులు–చేర్పులు 30 తదితరాలు ఉన్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ మునెమ్మ, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధనంజయరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవీరెడ్డి, పార్టీ బీసీ సెల్ సీనియర్ నేత లాలుబాబు యాదవ్, ఎంపీటీసీ సుబ్బన్న, హరిబాబు, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ రామచంద్ర, సచివాలయాల మండల కన్వీనర్ శాస్త్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా 'జగనన్న సురక్ష సర్వే'



కంచనపుత్తూరులో ఫోన్ యాప్‌లో సమస్యలను అప్‌లోడ్ చేస్తున్న సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: జగనన్న సురక్ష సర్వేను పక్కాగా నిర్వహించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని నోడల్ అధికారిణి భారతి ఆదేశించారు. గురువారం ఆమె కంచనపుత్తూరు, కారణి గ్రామాల్లో పర్యటించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు జగనన్న సురక్షపై అవగాహన కల్పించారు. సమస్యలను ఫోన్ యాప్‌లో అప్‌లోడు చేశారు. ఆమె మాట్లాడుతూ, సచివాలయాల వద్ద ప్రత్యేక శిబిరాలలో ప్రజల నుంచి అన్ని రకాల వినతులకు ప్రభుత్వం పరిష్కారం చూపిస్తుందన్నారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అర్హులకు ఉచితంగా ఇవ్వనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ పాల్గొన్నారు.